క్లుప్తంగా

మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..


సరిచేస్తున్న సిబ్బంది

కుంటాల: కుంటాల నుంచి దౌనెల్లి వెళ్లే మార్గంలో విద్యుత్ ట్రా న్స్‌ఫార్మర్ చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. దీంతో ఈనెల 3న సాక్షిలో ప్ర మాదకరంగా వి ద్యు త్ ట్రాన్స్‌ఫార్మర్ అనే శీ ర్షికన క థనం ప్రచురితమైంది. దీంతో ట్రాన్స్‌కో ఏఈ శివప్రసాద్ స్పందించి ప్రమాదం జరగకుండా మరమ్మతులు చేయించారు.

నోట్‌బుక్‌లు పంపిణీ

కుంటాల: విద్యార్థులు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోట్‌బుక్‌లు, బెడ్ షీట్లు, కార్పెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో నగేశ్ తదితరులున్నారు.

షీటీం సేవలపై అవగాహన


మాట్లాడుతున్న సిబ్బంది

నిర్మల్‌చైన్‌గేట్: ఆపదలో ఆందోళన చెందకుండా ధైర్యంగా వాట్సాప్ నంబర్ 8712659550కు ఫిర్యాదు చేయాలని షీటీం ఎస్సై సుమాంజలి అన్నారు. నిర్మల్‌రూరల్ మండలం ద్యాంగపూర్‌లోని మహిళ ప్రాంగణంలో పలువురికి షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బా ల్య వివాహాలను వివరించారు. కానిస్టేబుల్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడి రాజీనామా

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మడిగెల అనిల్ బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజీనామా పత్రాన్ని పార్టీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిశోర్‌నాయక్‌కు అందించినట్లు తెలిపారు. పార్టీలో మిగతా వారికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట్‌లో నిర్మించే పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ కాశవేని సునీత, వాల్‌సింగ్, మల్లయ్య, వెంకాగౌడ్, శ్రీనివాస్, గజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మరాజు, రాజేశ్వర్ తదితరులున్నారు.

గడ్డి విత్తనాల పంపిణీ

కుంటాల: మండలంలోని అందకూర్ గ్రామంలో బుధవారం పాడి రైతులకు రిలయన్స్ ఫౌండేషన్, డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం గడ్డి విత్తనాల సాగుపై అవగాహన కల్పించారు. సర్పంచ్ దాసరి కిషన్, ఎంపీటీసీ మధుకర్, రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి రాక

సారంగపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పోడు పట్టాలను లబ్ధిదారులకు మంత్రి ఐకేరెడ్డి పంపిణీ చేస్తారని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అటవీశాఖ అధికారులు పోడు భూముల సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారని పేర్కొన్నారు. లబ్ధిదారులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రావాలని కోరారు.

మామడ: మండల కేంద్రంలో గురువారం పోడు భూములకు హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభిస్తారని ఎంపీడీవో రమేశ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

ప్రత్యేక పూజలు

దస్తురాబాద్: వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని మండల కేంద్రంలోని పోచమ్మ, తాతమ్మ దేవళ్లకు బుధవారం పద్మశాలి, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు జాన్తానై..?

- పెట్రోల్‌బంక్‌లో కానరాని సౌకర్యాలు
- నిర్వహణ సొమ్ము యజమానుల జేబుల్లోకి
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


బెల్‌తరోడాలో సౌకర్యాల్లేని పెట్రోల్ బంక్

తానూరు: జిల్లాలోని పలు పెట్రోల్‌బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. ప్రభుత్వ నిబంధనలను యజమానులు గాలికొదిలేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు ఎప్పటికప్పుడు బంక్‌లను తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. వివిధ పన్నుల పేరిట వినియోగదారుల నుంచి పన్నులు వసూలు చేస్తున్నా.. బంక్‌ల్లో మాత్రం సౌకర్యాలు, భద్రత ప్రమాణాలు నామమాత్రంగానే ఉంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

గాలికొట్టే యంత్రాలేవి..

నిర్మల్ జిల్లాలో సుమారు 60 పెట్రోల్‌బంక్‌లు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి బంక్‌లో వాహనాలకు గాలి కొట్టే యంత్రాలు ఉండాలి. గాలి యంత్రాలను చమురు సంస్థలే ఏర్పాటు చేస్తాయి. అడిగిన వినియోగదారునికి ఉచితంగానే వాహనానికి గాలి నింపాలి. కానీ కొన్ని బంకుల్లో గాలికొట్టే యంత్రం కన్పించకుండా ఏర్పాటు చేసి సిబ్బంది లేరని నిర్వాహకులు తప్పించుకుంటున్నారు. మరికొన్ని చోట్ల వాహనాలకు గాలి పెట్టినందుకు వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు.

డిజిటల్ లావాదేవీలపై అనాసక్తి ..

పెద్దనోట్ల రద్దు, కరోనా తర్వాత ఎక్కువగా డిజిటల్ లావాదేవీలు పెరిగిపోయాయి. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేలా పెట్రోల్‌బంకుల్లో స్వైప్ (పీవోఎస్) మిషన్లను ఉపయోగించాలని ప్రభుత్వాలు స్పష్టం చేశాయి. అయితే జిల్లాలోని మెజార్టీ బ్యాంకుల్లో పీవోఎస్ యంత్రాలను మూలన పడేశారు. ఏటీఎం కార్డు లావాదేవీలనూ అంగీకరించడం లేదు. అడిగితే పీవోఎస్ మిషన్ చెడిపోయిందని చెబుతుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

నాణ్యత ప్రమాణాలపై పట్టింపేది?..

వాహనదారులు పెట్రోల్, డీజిల్ నాణ్యతపై అనుమానం వస్తే తక్షణమే నివృత్తి చేసే ఉపకరణాలు అందుబాటులో ఉండాలి. నాణ్యత నిర్ధారణకు ఫిల్టర్ పేపర్, డెన్సిటీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. అనుమానం వస్తే పౌరసరఫరాలశాఖ ,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలి. కానీ వాహనదారులకు నిబంధనలపై అవగాహన లేక అడగడం లేదు. తెలిసిన వారు అడిగితే సమాధానం చెప్పేందుకు నిర్వాహకులు జంకుతున్నారు.

నామమాత్రంగానే భద్రత..

పెట్రోల్ బంకుల్లో భద్రతా చర్యలు అంతంత మాత్రంగానే దర్శనిమిస్తున్నాయి. బంకుల్లో ఇసుక బకెట్లు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలు, ప్రథమ చికిత్స పెట్టెలు అలకార ప్రాయంగానే ఉంటున్నాయి. కొందరు నిర్వాహకులే ఫోన్‌లో మాట్లాడుతూ పెట్రోల్ పోస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

పెట్రోల్‌బంక్‌లో తాగునీరు, మరుగుదొడ్డి, మూత్ర శాలలు, వాహనాలకు గాలిపెట్టే యంత్రాలు, ప్రథమచికిత్స పెట్టె, ఫిర్యాదుల పెట్టె, అగ్నిప్రమాద నివారణ పరికరాలు తప్పనిసరిగా ఉండాలి. ఇందుకు బంక్ నిర్వాహకులు పెట్టే ఖర్చు ఏమి ఉండదు. వినియోగదారులకు విక్రయించే పెట్రోల్, డీజిల్(ఇంధనం)లో ఈ నిర్వహణ ఖర్చులను నిర్వాహకులు వసూలు చేస్తారు.

తనిఖీలు చేసి చర్యలు

నింబంధనల ప్రకారం అన్ని పెట్రోల్‌బంక్‌ల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. త్వరలో బంక్‌లను తనిఖీ చేస్తాం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం . వాహనదారులకు ఇబ్బంది ఉంటే అధికారులకు సమాచారమివ్వాలి.

– తనూజ, డీఎస్‌వో

బంక్‌లో కల్పించాల్సిన సౌకర్యాలివీ..

వాహనదారుల సౌకర్యార్థం బంక్‌లో తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, వాహనాలకు గాలి పెట్టే పరికరాలు ఏర్పాటు చేయాలి. విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు ఉండాలి. కల్తీ పెట్రోల్ పోసినా, తక్కువ పోసినా వినియోగదారుడు ఫిర్యాదు చేసేందుకు రిజిస్టర్ ఉండాలి. వినియోగదారుడికి బిల్లు ఇవ్వాలి. ఎప్పుడు ఏయే ప్రమాదం జరుగుతుందో చెప్పలేం కాబట్టి బంక్‌ల్లో ప్రథమ చికిత్స బాక్సు, మంటలు ఆర్పే పరికరాలు ఉండాలి. కాని ఇవేవి చాలా బంక్‌ల్లో ఉండటం లేదు. అధికారులు బంక్‌ల్లో తనిఖీలు నిర్వహించి సౌకర్యాలు కల్పించాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

చెత్తాచెదారంతో రోగాల ముప్పు


సర్సాపూర్(జి): మండల కేంద్రంలోని 11వ వార్డు మైనార్టీ కాలనీలో ఓపెన్ ప్లాట్లు చెత్తాచెదారంతో నిండిపోయి కంపు కొడుతున్నాయి. నివాసాల మధ్య నీరు నిలుస్తుండటంతో దోమలు వ్యాప్తి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించే చర్యలు చేపట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

వర్షం.. అన్నదాతల హర్షం


కల్లూర్‌లో మత్తడిపై నుంచి వెళ్తున్న వరద

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో పత్తి, సోయా పంటలకు జీవం పోసినట్లయింది. కల్లూర్ వాగు చెక్‌డ్యాంపై నుంచి వరద ఉధృతంగా ప్రవహించింది. మండలంలో 64.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో సాయన్న తెలిపారు.

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం రాత్రి వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విత్తనాలు విత్తిన తర్వాత వర్షాలు కురవకపోవడంతో ఒకింత ఆందోళన చెందారు. కానీ వర్షం కురిసి పంట మొలకలకు జీవం పోసిందని రైతులు పేర్కొన్నారు.

గ్రామాల్లో మొక్కలు పంపిణీ


హంగిర్గాలో మొక్కలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

తానూరు: మండలంలోని హంగిర్గా గ్రామంలో బుధవారం హరితహారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్ గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఐదు మొక్కలు నాటి రక్షించాలని కోరారు. ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో సర్పంచ్ కనీష్‌ఫాతిమా ఒక్కొక్కరికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో రహీం, ఎఫ్‌ఏ వాణి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పలు రకాల మొక్కలు పంపిణీ చేశారు. ఇంటింటికి ఐదు మొక్కలు అందించి నాటాలని సూచించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- మంత్రి ఐకేరెడ్డి


ఆర్థికసాయం అందిస్తున్న మంత్రి ఐకేరెడ్డి

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన షేక్ అలీమొద్దీన్, అబ్దుల్ సమీర్ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం బాధిత కుటుంబాలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించి ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అధైర్యపడొద్దని.. భరోసానిచ్చారు. సమీర్ కుటుంబానికి ఇల్లు సరిగా లేకపోవడం గమనించిన ఆయన త్వరలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం తరఫున రూ.మూడు లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమీర్ తండ్రి వాహీద్‌కు కన్ను లేకపోవడంతో పెన్షన్ ఇప్పిస్తామన్నారు.అనంతరం షేక్ అలిమొద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన కూతుర్ల వివాహాలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ సభ్యత్వం వీరికి రూ.రెండు లక్షల చొప్పున బీమా మంజూరయ్యేలా చూస్తామన్నారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన గుద్దేటి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, నల్ల వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, నాయకులు రాజ్‌మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, ఆయిటి చందు, కండెల భోజన్న తదితరులు ఉన్నారు.

పాత పెన్షన్ రథయాత్రకు తరలిరండి


మాట్లాడుతున్న కృష్ణారావు

లోకేశ్వరం: ఈనెల 24న నిర్మల్‌లో నిర్వహించే పాత పెన్షన్ రథయాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీపీఎస్ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని నష్టం మిగులుస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. శాసనసభ రద్దయ్యేలోగా పాత పెన్షన్‌ను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహా అధ్యక్షుడు రేవంత్, లక్ష్మణ్, నవీన్, సంతోష్, రాజు, రవి ఉన్నారు.

'ప్రభుత్వం విఫలం'

ఖానాపూర్: ప్రజలకు ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని.. లేకుంటే విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు బస్‌పాసుల అందజేత


బస్‌పాస్‌లు అందిస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివే 100 మందికి పైగా విద్యార్థినులకు బుధవారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జాన్సన్‌నాయక్ బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.50 చొప్పున 100 మంది విద్యార్థినులకు రూ.ఐదు వేలను కంట్రోలర్ మోయినొద్దీన్‌కు అందించి పాస్‌లు సమకూర్చారు. అనంతరం విద్యార్థినులు పాఠశాలలోని సమస్యలను జాన్సన్‌నాయక్‌కు విన్నవించారు. కోతుల బెడద, కూలిన ప్రహరీతోపాటు వర్షాకాలంలో కలుషిత తాగునీటిని తాగుతున్నామనడంతో ఆయన సొంత డబ్బులతో మినరల్ వాటర్ అందేలా చర్యలు చేపట్టారు. అంతకుముందు పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఒల్లాల చిన్న నర్సాగౌడ్‌ను ఇంటివద్ద పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం కాలనీకి చెందిన రజకసంఘం ఆధ్వర్యంలో జాన్సన్ నాయక్‌ను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు డబ్బా శ్రీనివాస్, సల్ల చంద్రహాస్, సట్ల శంకర్, బలగం రమేశ్, దివాకర్, వంశీ, దయాకర్, లక్ష్మణ్, హెచ్‌ఎం మమత తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన గుద్దేటి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో, అబ్దుల్ సమీర్, షేక్ అలీమొద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం సదరు కుటుంబాలను బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. విలాస్, సాగర్, ముత్యంరెడ్డి, నారాయణరెడ్డి, జమాల్, మధు, చెన్ను రాజేశ్వర్, రాంశంకర్‌రెడ్డి, తిరుమలచారి, రమణ, నరేశ్ తదితరులు ఉన్నారు.

పరామర్శ

కుంటాల: మండలంలోని విఠాపూర్ సర్పంచ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు డా.పడకంటి రమాదేవి బాధితుల్ని పరామర్శించారు.

నూతన స్తంభాల ఏర్పాటు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో నాలుగు చోట్ల బుధవారం నూతన విద్యుత్ స్తంభాలను జెడ్పీటీసీ రాజేశ్వర్, ఏఈ మహేశ్ దగ్గరుండి వేయించారు. వారి వెంట విద్యుత్ లైన్‌మెన్ తిరుపతి, బిల్‌కలెక్టర్ వంశీ తదితరులు ఉన్నారు.

సీహెచ్‌సీగా మార్చాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు

కడెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీ(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)గా మార్చి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని కోరుతూ బుధవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు సునాకారి రాజేశ్ మాట్లాడుతూ కడెం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అనేకమంది ఆదివాసీ, గిరిజనులు ఉన్నారని.. వారికి వైద్యం అందించేందుకు సరిపడ సిబ్బంది లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు భూక్య విలాస, దుర్గం లింగన్న, సంతోష్, అంజి తదితరులు పాల్గొన్నారు.




వానర సైన్యంతో కష్టాలు

జిల్లా కేంద్రంలో రోజురోజుకూ కోతుల బెడద పెరుగుతోంది. కాలనీల్లో గుంపులుగుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోని ద్యాంగపూర్‌లో కోతుల పునరావాస కేంద్రం ఉన్నప్పటికీ ప్రయోజనం ఉండటం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని జిల్లా ప్రజలు వేడుకుంటున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

'కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలి'


కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సిబ్బంది

ఖానాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించే వాటర్ సప్లైమెన్ జావిద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పదో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం స్థానిక కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో పార్కు వద్ద గదిలో నిద్రిస్తున్న జావిద్ వద్ద వెళ్లిన కౌన్సిలర్ అసభ్య పదజాలంతో దూషించాడని సిబ్బంది పేర్కొన్నారు. కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్ మనోహర్, ఎస్సై ఆర్.శంకర్‌కు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మెన సురేష్, ఎల్‌ఆర్ ఉపాలి, సిబ్బంది ఉన్నారు.

'కేసీఆర్ పాలనకు స్వస్తి చెప్పాలి'


హథ్గాంలో మాట్లాడుతున్న మోహన్‌రావు పటేల్

లోకేశ్వరం: కేసీఆర్ నియంతృత్వ పాలనకు స్వస్తి చెప్పి..బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని హథ్గాం, పోట్‌పల్లి గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ గడప గడపకూ మోహన్‌రావు పటేల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ధరణితో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. కేసీఆర్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని.. ఎరువులు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాశ్‌పటేల్, లిగాల పోతన్న, నరహరి, అనిల్, భూమన్న పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి

కుంటాల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యం, హరితహారంపై ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని..గ్రామాల్లో ఇంటింటా మొక్కలు నాటించాలని సూచించారు. ఎంపీవో రహీం ఏపీఎం భోజన్న, ఏపీవో నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

ముథోల్: మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ముథోల్ ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస శ్రీవాత్సవ అన్నారు. బుధవారం ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా బీమా చేయించుకోవడంతోపాటు మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు డిజిటల్ లావాదేవీలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం గురుచరణ్, సర్పంచ్ సత్తయ్యగౌడ్, సీసీ వందేమాతరం, వీవోఏ దేవందర్, వీడీసీ అధ్యక్షుడు తులసీరాం, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులున్నారు.